ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

రామకోటి శాస్త్రి "ఆనందచేతన"పద్యకావ్యం పరిశీలన

లింగాల సురేశ్

పరిశోధక విద్యార్థి, కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్

Received: 28/04/2026
Article Accepted: 24/05/2026
Published Online: 26/05/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.2.232

వ్యాస సంగ్రహం :

జీవుడు పరమాత్మ చేతిలోని ఒక నిమిత్తమాత్రుడు. తన జీవితంలో జరిగే ప్రతి కార్యానికి, తన స్థితిగతులకు తానే పూర్తిగా కర్తను కాదని భావిస్తాడు. తనకు భార్య, పిల్లలు, కుటుంబ బాధ్యతలు, ధర్మం, అర్థం, కామం, మోక్షం వంటి అనేక బంధాలు ఆశయాలు ఉన్నప్పటికీ వాటన్నింటికి మÖలాధారం పరమాత్ముడేనని విశ్వసిస్తాడు. జీవుడు తన జీవితంలో తాను చేసే పనుల్లో తప్పులు, లోపాలు, అపరాధాలు సంభవించవచ్చని అంగీకరిస్తాడు. అందువల్ల నేను నిమిత్తమాత్రుడిని, నీవు సర్వజ్ఞుడవు అనే వినయభావంలో శివుడిని ప్రార్థిస్తాడు. తనపై అపవాదం, పాపభారం లేదా కళంకం పడకుండా కాపాడమని వేడుకుంటాడు. ఇక్కడ జీవుని ఆత్మసమర్పణ, దైవంపై విశ్వాసం, తన అసమర్థతను అంగీకరించే వినయం ప్రధానంగా కనిపిస్తాయి.

కీలక పదాలు :- జీవుడు, కామ మోక్షాలు, సర్వజ్ఞుడు, పునర్జన్మ, మోహం, కుటుంబ బంధాలు, ఆధ్యాత్మికత

వ్యాస వివరణ:

"ఆనంద చేతన" పద్యకావ్యం 1958లో వెలువరించారు రామకోటి శాస్త్రి. ఈ పద్య కావ్యంలో 109 పద్యాలు కలవు. ఇందులో రామకోటి శాస్త్రి భక్తి తాత్త్విక కావ్యంలోని ప్రధాన భావాన్ని వివరించారు. ఇందులో జీవుడు తన సంసార జీవితం, కుటుంబ బాధ్యతలు, ధర్మార్థ కామమోక్షాలు మొదలైన జీవన అంశాలను పరమాత్ముడైన శివునిలో అనుసంధానించుకుంటూ తన ఆత్మస్థితిని వెల్లడించాడు.

"నా అనినంతనివుగ పునర్భవకారిత లేమి గోరు న

న్ని అఘపంక బంధుర మహీన భవాంబుధి కూలద్రోయ ని

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

ట్లాయితమైతివేమి అభవామనులేనిది క్రొత్తమోహ మే

మియిది? భార్యనున్ సుతలనెంచుచు నన్ క బళింపజూచెడిన”

(ఆనందచేతన ` రామకోటి శాస్త్రి `పుట`1)

ఈ పద్యంలో కవి జీవుని సంసార బంధనాల పట్ల ఉన్న మోహాన్ని దైవానుగ్రహం కోసం చేసే ఆర్తమైన ప్రార్థనను అత్యంత హృద్యంగా వ్యక్తీకరించారు. జీవుడు తన జీవితాన్ని పరిశీలించుకుంటూ పునర్జన్మకు కారణమయ్యే కర్మబంధాలు తొలగిపోవాలని, పాపమనే బురదలో తాను చిక్కుకోకుండా సంసార సముద్రం నుండి తనను రక్షించాలని పరమేశ్వరుణ్ణి వేడుకుంటున్నాడు.

తనకంటూ స్వతంత్ర అస్తిత్వం లేదని, తన జీవితమంతా పరమాత్మ ఆధీనమేననే శరణాగతి భావం కనిపిస్తుంది. తాను అనుభవిస్తున్న సంసార స్థితి తనకర్మ ఫలితమే అయినప్పటికీ, దానిని అధిగమించడానికి దైవకృప అవసరమని కవి సూచిస్తున్నాడు. ఈ పద్యంలో ప్రధానంగా మ0డు భావాలు కనిపిస్తున్నాయి. సంసార బంధనంపై విరక్తి, దైవశరణాగతి, మోక్ష కాంక్షలను వివరించారు.

పునర్జన్మకు కారణమయ్యే కర్మబంధాలు తొలగిపోవాలని, భారతీయ తాత్త్విక దృష్టిలో జనన మరణ చక్రం నుంచి విముక్తి పొందడమే మోక్షం. అందువల్ల కవి కోరిక కేవలం భౌతిక సుఖాల కోసం కాదు, శాశ్వతమైన ఆత్మ విముక్తి కోసం అని వివరించారు. కవి సంసారాన్ని బురదతో నిండిన సముద్రంగా చిత్రించాడు. పాపాలు, కర్మలు, కోరికలు, మోహాలు మనిషిని సంసారంలో మరింతగా బంధిస్తాయి. అందువల్ల ఈ సంసార సాగరంలో తాను చిక్కుకోకుండా, దాని ఒడ్డుకు చేర్చమని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాడు.

భార్యా, పిల్లలు, కుటుంబం, సంపద మొదలైన వాటిపై ఏర్పడే మమకారం మనిషిని సంసారానికి కట్టిపడేస్తుంది. మునులు, ఋషులు, ఈ మోహాన్ని అధిగమించి ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించారు కాని సామాన్య జీవుడు మాత్రం కుటుంబ బంధాలపై మోహంలో తన అసలు లక్ష్యాన్ని మరిచిపోతున్నాడు.

జీవుడు, పరమాత్మ సంబంధాన్ని, సంసార మోహాన్ని కర్మబంధాన్ని, మోక్షకాంక్షను సమర్థంగా ప్రతిబింబిస్తుంది. భార్యాపిల్లలు వంటి కుటుంబ బంధాలు మానవ జీవితంలో సహజమైనవే అయినప్పటికీ, వాటిపై అతిమమకారం పెంచుకుంటే అవే బంధనాలుగా మారుతాయని కవి తెలియజేస్తాడు. అందుకే సంసార బాధ్యతలను నిర్వర్తిస్తూనే దైవాన్ని ఆశ్రయించి, పాపకర్మల నుంచి విముక్తి పొంది పునర్జన్మ రహితమైన మోక్షాన్ని పొందాలని రామకోటి శాస్త్రి ఈ పద్యంలో వివరించారు.

సంసార జీవితంలోని భార్యాభర్తల సంబంధాన్ని కుటుంబ బంధాల వల్ల కలిగే మోహాన్ని, జీవుడు అనుభవించే అంతర్మథనాన్ని హాస్యరసంలో కూడిన భక్తి భావంలో వ్యక్తం చేశాడు రామకోటి శాస్త్రి. జీవుడు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

తన పరిస్థితిని పరమేశ్వరుని ఎదుట విన్నవించుకుంటూ, తన సంసారబంధాన్ని తగ్గించమని వేడుకుంటున్నట్లుగా వివరించారు.

"ఇచ్చట భార్య అచ్చట నివు ఇదెందుకోగాని నాపయిన్
మచ్చరమెత్తి ఈ భవము మధ్యమునందిడి క్రిందుమీదుగా
వ్రచ్చుచు నిట్టు లుడ్డుగుడుపన్ పనిగట్టితి రల్పునొక్కనిన్
మచ్చను మాపనిర్వరునునా? ఒక భార్యయ చాలునోప్రభు"
(ఆనంద చేతన ` రామకోటి శాస్త్రి `పుట`2)

తాను ఎక్కడ ఉన్నా తన జీవితంలో భార్యా సంసారబంధం తప్పడం లేదని, ఈ బంధం తనను నిరంతరం వెంటాడుతున్నదని వాపోతున్నాడు. జీవుడు తన సంసార స్థితిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాడు. సంసారం మధ్యలో తనను ఉంచి, వివిధ కష్టాలకు గురిచేసినట్టుగా అతడు పరమాత్మునితో ఫిర్యాదు చేస్తున్నాడు. సంసార జీవితంలోని ఒడిదుడుకులు, కష్ట సుఖాలు, బాధ్యతల భారాన్ని కవి సూచిస్తున్నాడు. జీవితం ఎప్పుడూ ఒకే విధంగా సాగదు. సుఖదుఃఖాలు, ఆశానిరాశలు, కుటుంబ బాధ్యతలు,మమకారాలు మనిషిని నిరంతరం కుదిపివేస్తుంటాయి.

మొత్తంగా సంసార బంధనాలపై జీవుని అసంతృప్తిని, కుటుంబ మోహం నుంచి విముక్తి పొందాలనే ఆకాంక్షను, దైవశరణాగతిని ప్రతిబింబిస్తుంది. సంసారంలో ఉండే మనిషి తన బాధ్యతలను నిర్వర్తిస్తూనే మమకారాన్ని నియంత్రించి, దైవచింతనతో జీవించాలి అనే సందేశమే ఈ పద్యంలో అంతర్లీనంగా కనిపిస్తుంది.

వేమన శతకం నీతి పద్యాలతో నిండి ఉంటుంది.

"ఆశచేత నరులు ఆయువు కలనాళ్ళు
తిరుగుచుండ్రు భ్రమన ద్రిప్పలేక
ముటికి భాండమందు ముసురు నీగలభంగీ
విశ్వదాభిరామ వినురవేమ"
(వేమన శతకం ` వేమన `పుట`40)

మనుషులు తమకు ఇంకా చాలా ఆయుష్షు ఉందనే ఆశతో, భ్రమతో జీవితాన్ని గడుపుతుంటారు. వయస్సు పెరుగుతున్నా, కాలం గడిచిపోతున్నా తమ జీవితం శాశ్వతమని భావిస్తారు. అయితే ఆయువు ఎప్పుడు ముగుస్తుందో ఎవరికీ తెలియదు మనిషి జీవితకాలం ఒక పాత్రలో ఉన్న

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

నెయ్యిపై ఏర్పడే ముసురు వలె క్షణికమైనది. ఇందులో వేమన మనిషి అజ్ఞానం, ఆశ భ్రమలను ఎత్తి చూపుతున్నాడు. జీవితం శాశ్వతం కాదని గ్రహించి వ్యర్థమైన కోరికలకు లోనుకాకుండా సత్యాన్ని తెలుసుకొని జీవించాలని సూచిస్తున్నాడు.

జీవితం అనిత్యమైనది, కాలం విలువైనది అందువల్ల మానవుడు వాస్తవాన్ని గ్రహించి, సత్ప్రవర్తనతో, జ్ఞానంతో జీవించాలి. మనిషి తనకు లభించిన ఆయువును శాశ్వతమని భావించి ఆశలతో, భ్రమలతో కాలం గడపకూడదని కవి సందేశాన్ని అందించారు.

రామకోటి శాస్త్రి ఈ పద్య కావ్యంలో నీతి సందేశాలను అందించారు. శరీరంపైన వ్యామోహం, మమకారం, లాభం, ధైన్యం వంటి బంధనాల నుండి విముక్తి పొందడానికి ఆధ్యాత్మిక చింతన అవసరమని సందేశమిచ్చారు.

"నా దేహంబిది నాదుభార్యయిది సంతానుబిదేనాది ఈ
నాదీ యన్నది మేరు మందర గరీంద్రస్ఫార రూపాన నా
లో ధైన్యంబును లోభమున్ పెనిచి ఎట్లోనన్ను మాయింప తా
తా దేహస్థ విదేహముక్తె పరమాత్మ తాను యత్నించెడిన"
(ఆనందచేతన` రామకోటి శాస్త్రి`పుట`12)

మనిషి తన శరీరాన్ని భార్యను, సంతానాన్ని సంపదను ఆస్తులను తనవిగా భావిస్తూ వాటిపై తీవ్రమైన అనుబంధాన్ని పెంచుకుంటారు. ఈ "నాది" అనే భావన క్రమంగా దేహాభిమానంగా, సంసారాసక్తిగా మారుతుంది. వాస్తవానికి ఇవన్నీ శాశ్వతమైనవి కావు. మనిషి శరీరం కూడా కాలంలో పాటు మారిపోయి చివరకు నశిస్తుంది. అలాగే కుటుంబ సంబంధాలు, సంపదలు, భౌతిక సౌఖ్యాలు కూడా శాశ్వతంగా మనలో ఉండవనేది సత్యం. ధైన్యం, లోభం, మాయలను జయించి పరమాత్మను ఆశ్రయించినప్పుడే మానవజీవితానికి సార్థకత కలుగుతుందని రామకోటి శాస్త్రి వివరించారు.

ప్రపంచంలోని వస్తువులు, మనుషులు శాశ్వతమైనవనే భ్రమలో ఉండటం వల్ల మనిషి తన అసలైన స్వరూపాన్ని మరిచిపోతాడు. దేహమే తాను అని భావించడం అజ్ఞానం, దేహం వేరు దేహంలో నివసించే ఆత్మవేరు అనే సత్యాన్ని తెలుసుకున్నప్పుడే ఈ భ్రమ తొలగిపోతుంది. సంపద పెరిగేకొద్ది కోరికలు కూడా పెరుగుతాయి. కోరిక తీరినప్పుడు నిరాశ, బాధ కలుగుతాయి. ఈ విధంగా మనిషి సుఖ శాంతులను తానే

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

కోల్పోతాడు. అందువల్ల దేహాభిమానం మమకారంలను తానే కోల్పోతాడు. అందువల్ల దేహాభిమానం, లోభం, మనిషిని ఆధ్యాత్మిక సత్యానికి దూరం చేసే ప్రధాన బంధనాలుగా చెప్పవచ్చు.

స్త్రీ, పురుషుల పరస్పర సంబంధం, సృష్టిధర్మం, కామం, లోభం మోహం వంటి వికారాలు మానవ జీవితంపై చూపే ప్రభావం గురించి వివరించారు.

"స్త్రీలును పురుషుల్ జగముసృష్టికి తామితరేతరాశ్రయ
శ్రీలలితార్థ్య సత్త్వమయ శేముషి కామ వికార భావనా
లోలుపతన్ మెలంగుదరు లోభము మోహము క్రమ్మ కొన్న జీ
వాలకు సృష్టి బాధ్యతలు పట్టవు హెచ్చులు లొచ్చులెదుచున"
(ఆనంద చేతన` రామకోటి శాస్త్రి`పుట`20)

స్త్రీ పురుషులు సృష్టి కార్యంలో పరస్పరాశ్రయులని వారి సంబంధం పరస్పర గౌరవం మరియు బాధ్యతలపై ఆధారపడాలని సహజమైన అనురాగం కామవికారంగా మారకుండా వివేకంతో నియంత్రించాలి. లోభం, మోహం, స్వార్థం వంటి దుర్గుణాలను విడిచిపెట్టి, స్త్రీ, పురుషులు పరస్పరం గౌరవించుకుంటూ తమ కుటుంబ సామాజిక బాధ్యతలను నిర్వర్తించినప్పుడే జీవితం సార్థక మవుతుంది.

భక్తునికి, భగవంతునిపై ఉన్న అనుబంధం ఎంత సన్నిహితంగా ఉంటుందో, దేవుణ్ణి భయంతో కాకుండా, తనకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిలా ప్రశ్నించే ధోరణి ఇందులో కనిపిస్తుంది.

"ఏమిది స్వామి నిన్నచటనే వసియింపుమటంచు చెప్పి నే
నేమొ చనంగ ముందుగనునీవయి సాగితివిందు చూడనా
కేమియు బోధకందదు మహేశ్వర ఇర్వురు మొక్కచోటనె
నీమమయేమి ఉండవలెనే అని మొండితనమ్మురా శివా"
(ఆనంద చేతన` రామకోటి శాస్త్రి `పుట`28)

భక్తుడు, భగవంతుడు ఒకేచోట, ఒకే అనుబంధంలో ఉండాలని, భక్తుడి మనసులో దేవుడు ఎప్పుడూ తనలోనే ఉండాలనే ఆకాంక్షలో ఉంటాడు. అయితే దేవుని సంకల్పం మానవుని కోరికకు అనుగుణంగా ఉండదు. అందువల్ల కవి కొంత చమత్కారంలో, కొంత అలకలో ఉంటాడు. సాధారణంగా భక్తుడు దేవుణ్ణి అత్యంత గౌరవంలో, భయభక్తులలో సంబోధిస్తాడు కాని ఇక్కడ కవి శివునిలో సన్నిహితమైన వ్యక్తిలా మాట్లాడుతున్నాడు. ఎందుకు ఇలా చేశావు అని ప్రశ్నించడం ద్వారా తన బాధను,

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

తన అనుబంధాన్ని నేరుగా వ్యక్తపరుస్తున్నాడు. దేవుడు తన మాట వినకపోతే భక్తుడు అలిగి ప్రశ్నించగలుగుతున్నాడు. ఈ ఆత్మీయతే పద్యానికి సహజత్వాన్ని హృద్యత్వాన్ని అందించింది.

మనిషి ఎంతగా కోరుకున్నా కొన్ని విషయాలను తన ఇష్టానుసారం మార్చలేడు. ఆ అనివార్యతను అంగీకరించడమే ఆధ్యాత్మిక పరిపక్వతకు దారి తీస్తుంది.

ప్రియురాలు తన ప్రియుడిని చూసి ఆశ్చర్యంలో, ప్రేమలో ఎలా మాట్లాడుతుందో ఈ పద్యంలో వివరించారు.

"ఏమిది స్వామి! నన్ను వలెనే కనిపించితి వింతలోన? ని
వేమయినావు? నివసలు వేరుగలేవటే? వట్టిమాయగా
నామదిలో చూచున్నయది ` నామది ఏమని విచ్చువాత్తరే
భామహనీయమై వెలుగు గమ్మును మాగినమల్లెవాసనల"
(ఆనందచేతన ` రామకోటి శాస్త్రి` పుట`30)

ఆమెకు ఎదురుగా ఉన్న వ్యక్తి తనలాగే కనిపిస్తున్నాడని, అతనిలో తన ప్రతిబింబమే కనిపిస్తున్నట్లుగా అనిపిస్తోందని చెబుతుంది. తనకు అతనికి మధ్య ఉన్న భేదమే కనబడటం లేదని అంటుంది. ప్రేమలో ఇద్దరి మనసులు ఒకటైపోయిన స్థితిని తెలుపుతుంది. తన ఆలోచనలు, అనుభూతులు అన్ని ప్రియుడిలో మమేకమైపోయాయి. మల్లెవాసన ఇక్కడ స్వచ్ఛమైన, మధురమైన, పరిపక్వమైన ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది.

ఈ ప్రేమికుల మధ్య ఉన్న ఆత్మీయత ఏకత్వం పరస్పర మమేకం ప్రధానంగా వ్యక్త మయ్యాయి. ప్రేమ గాఢమైనప్పుడు నీవు నేను అనే బేధం లొలగిపోయి, ఇద్దరూ ఒకే మనసుగా మారిన అనుభూతికి కవి ప్రతిబింబం, మాయా వెలుగు, మల్లెవాసన వంటి అందమైన ప్రతీకలలో వ్యక్తపరిచారు.

ఆనందచేతన గ్రంథంలో కవి శివుడిని కేవలం ఒక దేవుడిగా కాకుండా ప్రజాహితాన్ని కోరే మహాత్ముడిగా కరుణామôర్తిగా మానవునిలోని ఆత్మ చైతన్యాన్ని మేల్కొలిపే శక్తిగా దర్శించాడు.

ప్రజల మేలు తప్ప మరొక ఆలోచన లేని నిర్మలమైన మనస్సు కలవాడు. ఆయనను చల్లని చంద్రకాంతి వంటి శాంతి, పవిత్రత కలిగిన వ్యక్తిగా భావించాడు. శివునికి మహిమను పూర్తిగా వర్ణించడానికి తన తెలివి సరిపోదని వినయంలో చెప్పి "మేల్కొను మీయెదన్ శివా! అని ప్రార్థిస్తున్నాడు. మేల్కొనడం అంటే కేవలం నిద్ర లేవడం కాదు. జ్ఞానం, చైతన్యం, ధర్మం మేల్కొనడం శివుని అనుగ్రహం వల్ల తాను సుఖంగా జీవించగలననే విశ్వాసం కలుగుతుంది. శివుని చూపు తన చేతనను వెలిగిస్తోంది. అలాగే శివుడు అపారమైన

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

దయకు సముద్రంలాంటివాడు. దైవకృప మనిషిలోని అంతర్గత శక్తిని మేల్కొలుపుతుందనే భావన ప్రధానంగా కనిపిస్తుంది.

కవి జీవితం, మరణం అనే సహజ సత్యాన్ని ప్రస్తావించాడు. జరా, మరణం అనేవి శరీరానికి సంబంధించిన సహజ ధర్మాలు వాటిని తప్పించుకోవడం ఎవరికీ సాధ్యం కాదు. అయితే శరీరం నశించినా, మనిషిలోని ఆత్మ చైతన్యం, సత్యాన్వేషణ, ఆధ్యాత్మిక భావన కొనసాగాలని కవి కోరుతున్నాడు. శివుడిని అంతరాత్మకు ప్రతీకగా కనిపిస్తాడు. కాని మనిషిలో వెలిగే ఆత్మదీపం మాత్రం కోట్ల సూర్యుల కాంతితో సమానమైన జ్ఞాన ప్రకాశాన్ని అందించగలడు. బాహ్య వెలుగులన్నీ తగ్గిపోయినా, అంతరంగంలోని జ్ఞానదీపంవెలుగుతూ ఉండాలని కవి వివరించారు.

ముగింపు:

మొత్తంగా చూస్తే, ఆనందచేతన గ్రంథంలో కవి శివుని కరుణామూర్తిగా, ప్రజాహితాన్ని కోరే మహాత్ముడిగా, మానవునిలోని ఆత్మచైతన్యాన్ని మేల్కొలిపే దివ్యశక్తిగా దర్శించాడు. శివుని మహిమను పూర్తిగా వర్ణించలేననే వినయభావం, ఆయన అనుగ్రహం కోసం చేసే ప్రార్థన, జీవనమరణాల పట్ల తాత్త్విక దృక్పథం, ఆత్మదీపం ద్వారా జ్ఞానప్రకాశాన్ని వివరించడం ఈ రచనలోని ప్రధానాంశాలు.

ఈ రచనలోని ప్రధాన సందేశం ఏమిటంటే- బాహ్య ప్రపంచంలోని వెలుగులకంటే అంతరంగంలోని జ్ఞానప్రకాశం గొప్పది. శరీరం నశించినా, జ్ఞానాన్వేషణ, ఆధ్యాత్మిక చైతన్యం, మానవతా విలువలకు జీవితంలో విశిష్టమైన స్థానం ఉంటుంది. దైవకృప మనిషిలోని అంతర్గత శక్తిని మేల్కొలిపి, అతడిని సత్యం, ధర్మం, కరుణతో కూడిన జీవనమార్గంలో నడిపిస్తుందనే తాత్త్విక సందేశాన్ని కవి అందించాడు.

ఆధార గ్రంథాలు:

కేతవరపు రామకోటి శాస్త్రి.

వేమన. Vemana Satakam: 100 Poems. Vikram Publishers Pvt. Ltd., 2015